క్లుప్తంగా

చిన్నారులకు వసతులు కల్పించండి



వెల్లంపల్లిలో భోజనం వడ్డిస్తున్న కమిషన్ సభ్యురాలు పద్మావతి

మద్దిపాడు: మండలంలోని వెల్లంపల్లిలో 3 అంగన్వాడీ సెంటర్లు, ప్రాథమిక పాఠశాలను బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు పద్మావతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వెల్లంపల్లి 2 అంగన్వాడీ సెంటర్‌లో చిన్నారులు రేకుల కింద కూర్చుని ఉండడం గమనించారు. వెల్లంపల్లి 1 ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడీ సెంటర్‌లో కూడా కనీస వసతులు లేకపోవడం, టాయిలెట్లు బాత్ రూమ్‌లు లేకపోవడం పట్ల సీడీపీఓను ప్రశ్నించారు. వెంటనే అన్ని వసతులు ఉన్న చోటికి సెంటర్‌ను మార్చాలని ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. సీడీపీఓ ఇవాంజిలిన్, సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులున్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

కొత్తపట్నం: గుండమాలలో బుధవారం నిర్వహించనున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గుండమాల సర్పంచ్ కారాని జయరావు పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

ఇంటరాక్టివ్ టెక్నాలజీపై అవగాహన



వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులు

చీమకుర్తి: ఇంటరాక్టివ్ టెక్నాలజీస్, అన్‌రియల్ ఇంజినీర్ అనే అంశంపై రెండు రోజుల నుంచి చీమకుర్తిలోని బీవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలోని విద్యార్థులకు వర్క్‌షాప్ జరిగింది. దుబాయ్ నుంచి వీఆర్ అకాడమీ ప్రతినిధి ప్రదీప్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీఎస్ఈ, డాటా సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు. కాలేజీ తరఫున మేనేజ్‌మెంట్ కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కాలేజీ చైర్మన్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి విజ్ఞప్తి చేశారు.

జలజీవన్ అవకతవకలపై విచారణ



ఉప్పుగుండూరు విచారణ చేస్తున్న అధికారులు

నాగులుప్పలపాడు: ఉప్పుగుండూరు పంచాయతీలో ఇటీవల జలజీవన్ పనులకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు అభియోగాలు రావడంతో మంగళవారం ఉన్నతాధికారులతో గ్రామ పంచాయతీలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఈఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ జలజీవన్ పథకం కింద గ్రామంలో 3 కి.మీ మేర వాటర్ పైప్ లైన్ ఏర్పాటు చేసి తద్వారా సుమారు గ్రామంలో 200 కుళాయిలు ఉచితంగా ఇవ్వాల్సి ఉందని తెలిపారు. అందుకు గాను రూ. 55 లక్షలు మంజూరుశామని చెప్పారు. అయితే అవకతవకలు జరిగినట్లు తెలియడంతో మంగళవారం విచారణ చేపట్టినట్లు తెలిపారు. బిలుల్లను నిలుపుదల చేసి విజిలెన్స్ అధికారులతో పూర్తి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఈఈ తెలిపారు. సర్పంచ్ దేవరకొండ జయమ్మ, డీఈ చంద్రశేఖర్, ఏఈ వెంకటేశ్వరరావు, నాయకులు మాదాసు రాంబాబు, ఉప్పుగుండూరు శ్రీనివాస ప్రసాద్, ఎంపీటీసీ మున్నంగి వెంకట్రావు, కాట్రగడ్డ చంద్రబాబు, తూబాటి శ్రీకాంత్ ఉన్నారు.

ఇ-శ్రమలో నమోదు కావాలి

ఒంగోలు సెంట్రల్: అసంఘటిత కార్మికులు ఇ- శ్రమ కార్డు పొందాలని ఒంగోలు ఉప కార్మిక కమిషనర్ ఎస్. శ్రీనివాస్ కుమార్ కోరారు. మంగళవారం కార్డులను అందించారు. వివరాలకు కార్మికశాఖ హెల్ప్ డెస్క్ నంబర్ 9581433338కు ఫోన్ చేయాలని కోరారు.

కబడ్డీ క్రీడాకారిణికి ప్రోత్సాహం



నగదు అందిస్తున్న సీహెచ్ శ్రీనివాసరావు

ఒంగోలు సెంట్రల్: దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి కబడ్డీ క్రీడాకారిణి సీహెచ్ బంగారమ్మకు మంగళవారం ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సీహెచ్ శ్రీనివాసరావు ప్రోత్సాహక బహుమతి అందించారు. ఆమె కళాశాల ఫీజు రూ. 13,500 సమకూర్చారు. క్రీడలతో పాటు చదువులో రాణించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కళ్యాణి సూచించారు. ప్రెసిడెంట్ కుర్రా భాస్కర్‌రావు, వ్యాయామ అధ్యాపకులు ధనుజయరావు అభినందించారు.

మళ్లీ సీఎంగా జగనన్నే!

- నాలుగున్నరేళ్లలో సీఎం చేసిన పనులను వివరించాలి
- జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

చీమకుర్తి: ముఖ్యమంత్రిగా మళ్ళీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే ఎందుకు చేసుకోవాలో ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం చీమకుర్తిలోని బూచేపల్లి కల్యాణ మండపంలో పార్టీ శ్రేణులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆమెతో పాటు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన గత నాలుగున్నరేళ్ళ నుంచి నిరంతరం పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపారన్నారు. గతంలోని ఏ ముఖ్యమంత్రులు ఇవ్వనన్ని సంక్షేమ పథకాలను అందించారని.. ఇళ్ళ స్థలాలు, పక్కా గృహాలను మంజూరు చేశారన్నారు. చేయూత, ఆసరా, అమ్మ ఒడి, నాడు-నేడు, జగనన్న విద్యాకానుక ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంత పొడవునా ఉన్న సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో కాంతులు నింపారని చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ, జేసీఎస్ కన్వీనర్లు, గృహసారథులు.. సీఎం జగన్ చేసిన మేళ్ళను వివరించాలన్నారు. రానున్న ఎన్నికల వరకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పార్టీకి అండగా నిలవాలని, మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని చేసుకుందామని విజ్ఞప్తి చేశారు. పార్టీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, రూరల్ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి మున్సిపల్ చైర్మన్ బాపతు వెంకటరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు వేమా శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, పొగాకు బోర్డు డైరెక్టర్ మారెడ్డి సుబ్బారెడ్డి, గోగినేని వెంకటేశ్వర్లు, కౌన్సిలర్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు

క్రీడాకారుల ప్రతిభ



క్రీడాకారిణిలను అభినందిస్తున్న టీచర్లు



అభినందిస్తున్న ట్రిపుల్ ఐటీ కాలేజీ డైరెక్టర్ జయరామిరెడ్డి, అధ్యాపకులు

చీమకుర్తి: రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభను చాటిన చీమకుర్తి జిల్లాపరిషత్ గరల్స్ హైస్కూలుకు చెందిన క్రీడాకారిణులను హెచ్ఎం, టీచర్లు అభినందించారు. ప్రతిభ చాటిన వారిని మంగళవారం హైస్కూలు ప్రాంగణంలో అభినందించారు. రాష్ట్ర స్థాయి డాడ్జ్ బాల్ పోటీల్లో జాతీయ స్థాయికి అర్హత సాధించిన కె. ప్రియాంక, పవిత్ర, త్రోబాల్ పోటీల్లో ప్రతిభ చాటిన రూపతో పాటు రాష్ట్ర స్థాయికి హేమర్‌త్రో పోటీలో అర్హత సాధించిన పి.చాందినిని ప్రశంసించారు. నవంబర్ నెల 1 నుంచి 5వ తేదీ వరకు వారణాసిలో జాతీయ స్థాయిలో జరగనున్న డాడ్జ్ బాల్ పోటీలకు చీమకుర్తి జిల్లాపరిషత్ బాలికల హైస్కూలు తరఫున ఎంపికైన ప్రియాంక, పవిత్ర పాల్గొననున్నట్లు పీడీ స్వరూపా వాణి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పల్నాడు జిల్లాలో త్వరలో జరగనున్న హేమర్‌త్రో పోటీల్లో పి.చాందిని పాల్గొననున్నట్లు తెలిపారు. క్రీడాకారిణిలను, పీడీ స్వరూపావాణిని హెచ్ఎం జి.వీరాస్వామి, టీచర్లు రాధామాధవి, స్వరూపారాణి, వసంత భవానీ, నాగరాజకుమారి, అంజలి, జయప్రద, రవి, చల్లా శ్రీనివాస్ అభినందించారు.

హ్యాండ్ బాల్ పోటీలకు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఎంపికైనట్లు కాలేజీ డైరెక్టర్ బి.జయరామిరెడ్డి మంగళవారం తెలిపారు. మంగళవారం ఒంగోలులో జరిగిన పోటీల్లో తమ కాలేజీకి చెందిన 6గురు క్రీడాకారులు ప్రతిభను చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 14 నుంచి 16 వరకు కడపలో జరిగే పోటీల్లో వారు పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను డైరెక్టర్‌తో పాటు అధ్యాపకులు భాస్కర్, సరిత, రూపస్‌కుమార్, రమేష్‌కుమార్, నారపరెడ్డి, మీరావలి, సుగుణరావు అభినందించారు.

క్విస్‌లో కరెంట్ గుడ్ మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్ డే

ఒంగోలు సెంట్రల్: క్విస్ ఫార్మసీ కళాశాలలో మంగళవారం కరెంట్ గుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్ డేను మంగళవారం నిర్వహించారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు అన్నపరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్మన్ డాక్టర్ సూర్యకళ్యాణ్ చక్రవర్తి, వైస్ చైర్మన్ డాక్టర్ గాయత్రి, ప్రిన్సిపాల్ దక్షిణామూర్తి, డాక్టర్ అతుల్ నాసా, ప్రముఖులు కార్యక్రమ ప్రాముఖ్యతపై మాట్లాడారు.

నేడు విద్యుత్ అంతరాయం

ఒంగోలు టౌన్: మామిడిపాలెం 11 కేవీ ఫీడర్లో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు డీఈఈ జి.వినయ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మామిడి పాలెం, విశ్వశనగర్, కొండమిట్ల, రాములవారి గుడి ప్రాంతాల్లో నిలిపివేయనున్నట్లు తెలిపారు.

నిత్యావసరాల పంపిణీ

నాగులుప్పలపాడు: మండలంలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన జ్యోతుల అనిల్, గౌరి దంపతుల కుమార్తె హాసిని పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం ఒంగోలు లోని బొమ్మరిల్లు అనాథాశ్రమానికి రూ.10 వేల రూపాయల విలువైన సరుకులు అందజేశారు. తమ కుమార్తె పుట్టినరోజును ఇలా చిన్నారుల సంతోషాల మధ్య జరుపుకొని వారికి తోడ్పాటుగా ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు.

కార్మికుల ధర్నా విరమణ

ఒంగోలు టౌన్: పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్మికులు చేపట్టిన ధర్నాను నగర మేయర్ గంగాడ సుజాత విరమింపచేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులతో మాట్లాడారు. సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడంతో కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ధర్నా ముగించి వేస్తున్నట్లు ప్రకటించారు. కమిషనర్ వెంకటేశ్వరరావు, మెడికల్ హెల్త్ ఆఫీసర్ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్మికులతో మాట్లాడుతున్న మేయర్ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు

వీధి విక్రయదారుల స్వయం సమృద్ధే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న పీడీ రవికుమార్

ఒంగోలు టౌన్: వీధి విక్రయదారుల స్వయం సంవృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని మెప్మా పీడీ టి.రవికుమార్ అన్నారు. మెప్మా జిల్లా కార్యాయలంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో మంగళవారం మాట్లాడారు. ప్రధాన మంత్రి వీధి విక్రయదారుల ఆత్మ నిర్భర్ నిధి పథకం అమల్లో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ అగ్రస్థానంలో ఉందన్నారు. పీఎంఎం డీసీహెచ్ కొండయ్య, జీవనోపాధులు సాంకేతిక నిపుణులు డి.ప్రకాశరావు, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ రవీంద్ర, సుబ్బారావు, చాంద్‌బీ, నిర్మల పాల్గొన్నారు.

సంకువారిగుంటలో అభివృద్ధి పనులు

సంకువారిగుంట (కొత్తపట్నం): మండలంలో అతి చిన్న పంచాయతీ, నూరు శాతం ఎస్సీలున్న సంకువారిగుంట ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన (పీఎంఏజీవై) కింద ఎంపికైందని.. పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మాట్లాడుతూ సంకువారిగుంట పంచాయతీకి రూ.20 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం, సంపూర్ణ పోషణ, హౌసింగ్, ఎలక్ట్రిసిటీ, అంతర్గత రోడ్లు, సోషల్ సెక్యూరిటీ, అగ్రికల్చర్, ఫైనాన్స్ ఇంక్లూషన్, అగ్రికల్చర్, ఫైనాన్స్ ఇంక్లూషన్, డిజిటలైజేషన్, లైవ్లీ హుడ్, స్కిల్ డెవలప్‌మెంట్ వంటివి చేయాలన్నారు. అంగన్వాడీ బాత్‌రూములు, అంతర్గత రోడ్లు, సీసీ డ్రైన్లకు, ఆర్‌డబ్ల్యూఎస్ సంబంధించిన పనులు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. ఈవోఆర్డీ ఏ.బాల చెన్నయ్య, పీఆర్ ఏఈ శేషగిరిరావు, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ వంశీకృష్ణరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్ రావు, ఏపీవో రత్నజ్యోత్స్న, పంచాయతీ కార్యదర్శిలు శ్రీనివాసరావు, ఉమమహేశ్వరి పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ సుజాత

నేటి నుంచి రాయితీ శనగలు పంపిణీ

పర్చూరు (కారంచేడు): 2023-24 సంవత్సరాల రబీ సీజన్ ప్రారంభం కానున్న దృష్ట్యా ప్రభుత్వం రాయితీ శనగల పంపిణీ చేయనున్నట్లు స్థానిక ఏఓ ఎస్ రామ్‌మోహన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కో ఎకరానికి 40 కేజీల చొప్పున 5 ఎకరాల వరకు రైతులకు 200 కేజీల శనగలకు 40 శాతం రాయితీపై పంపిణీ చేస్తామన్నారు. జేజీ-11, కాక్-2 రకం విత్తనాలు అవసరమైన రైతులు ఆర్‌బీకేల వద్దకు వెళ్లి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

జగనన్న ఫౌండేషన్ సేవలు కొనసాగిస్తాం

నాగులుప్పలపాడు: పేద ప్రజలకు నిత్యం తోడుగా ఉండే జగనన్న ఆలోచనలకు అనుగుణంగానే తాము కూడా నిత్యం పేదలకు, వృద్ధులకు అండగా ఉండాలని సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు జగనన్న ఫౌండేషన్ చైర్మన్ వారా వీర్రాజు అన్నారు. మంగళవారం కనపర్తి గ్రామంలోని ప్రియదర్శిని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు, కుర్చీలు అందజేశారు. వీర్రాజు మాట్లాడుతూ బాలినేని ఆశీస్సులతో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. డైరెక్టర్ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కన్నా రాధ, నాయకులు గోపిరెడ్డి, పాకల వెంకటేశ్వర్లు, ఆంజనేయుల, శ్రీను ఉన్నారు.



నాగులుప్పలపాడు: వృద్ధులకు దుప్పట్లు, కుర్చీలు పంపిణీ చేస్తున్న వారా వీర్రాజు

సేవాకార్యక్రమాలు అభినందనీయం

చీమకుర్తి: పేబ్యాక్ టు సొసైటీ పేరుతో స్థానిక యువకులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని చీమకుర్తి ఎస్సై జి.రామిరెడ్డి అభినందించారు. మంగళవారం నాయుడుపాలెం గ్రామంలో పేబ్యాంక్ టు సొసైటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో కత్తి వెంకయ్య అనే వృద్ధుడికి వీల్ చైర్, పేద కుటుంబానికి చెందిన ఊకంటి రాములకు రూ.5 వేల విలువ చేసే సరుకులను ఎస్సై చేతుల మీదుగా అందించారు. నిర్వాహకులు తొట్టెంపూడి వెంకట రాజు, ఇస్తర్ల శంకర్, గోళ్ళ సుబ్బారావు, ఉమ్మడి శ్రీరాములు, వేణుగోపాల్‌రావు, నరసింహారావు, సన్నీ పాల్గొన్నారు.



వృద్ధుడికి వీల్‌చైర్ అందిస్తున్న ఎస్సై రామిరెడ్డి

పునర్వినియోగ ప్యాడ్‌లు సురక్షితం



విద్యార్థులకు ప్యాడ్స్ అందిస్తున్న ఎస్‌బీఐ అధికారులు

ఒంగోలు సెంట్రల్: పునర్వినియోగ రుతుక్రమ ప్యాడ్స్‌ను ఉపయోగించటం వలన రసాయన సంకలనాలు, విషపదార్థాల దరి చేరవని ఫలితంగా.. ఆరోగ్య సమస్యలు ఉండవని దామచర్ల సక్కుబాయమ్మ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కళ్యాణి అన్నారు. కళాశాలలో మంగళవారం సుస్థిర రుతు క్రమ పరిశుభ్రత కోసం పునర్వినియోగ శానిటరీ ప్యాడ్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వాటిని అందించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్‌బీఓ సహకారంతో ఎన్ఎస్ఎస్ కమిటీ, మెడికల్ పర్యవేక్షణ కమిటీ, సీఎస్సీ విభాగం ఆధ్వర్యంలో జరిగింది. ఆర్‌బీఓ హెచ్ఆర్ చంద్ర, ఆర్ఎంసీఏ శ్రీనివాసరావు, కుసుమకుమారి, శ్రీలక్ష్మి, శ్రీనివాసరావు, విద్యుల్లత, సరళ, సుష్మ, శ్రావణి పాల్గొన్నారు.

జగన్ సీఎం కావాలంటూ చైతన్య యాత్ర

చీమకుర్తి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ కావూరి జయకుమార్ ఆటో ద్వారా చేపట్టిన ప్రజా చైతన్యయాత్ర మంగళవారం సంతనూతలపాడుకు చేరుకుంది. ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబును కలుసుకొని ప్రజాచైతన్య యాత్ర ఉద్దేశాన్ని తెలియజేశారు. సెప్టెంబర్ 12న ఇడుపులపాయలో మొదలైన యాత్ర డిసెంబర్ 21 నాటికి ఇచ్ఛాపురం చేరుకుంటుందన్నారు. జయకుమార్‌ను ఎమ్మెల్యే టీజేఆర్ అభినందించారు.



ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబును కలిసిన కావూరి జయకుమార్

సస్యరక్షణతో రైతుకు మేలు



ఒంగోలు: కందిని పరిశీలిస్తున్న ఆత్మ పీడీ, డీఆర్‌సీ సమన్వయకర్త అన్నపూర్ణ

ఒంగోలు సెంట్రల్: రైతులు సాగు చేసిన పంటల్లో సస్య రక్షణ చర్యలు చేపట్టి అప్రమత్తంగా ఉండాలని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా వనరుల కేంద్రం సమన్వయ కర్త అన్నపూర్ణ సూచించారు. కొండపి మండలం ఇలవర, చినకండ్లగుంటలో మంగళవారం పర్యటించి కంది పంటను పరిశీలించారు. డీఆర్‌సీ ఏవోలు శైలజా రాణి, వీఏఏలు శ్రీనివాస్, మహేష్ పాల్గొన్నారు.



మడనూరులో కషాయం తయారీ చూపిస్తున్న సిబ్బంది

మడనూరు (కొత్తపట్నం): దశపర్ణి కషాయంతో పురుగులతో పాటు తెగుళ్లు కూడా నివారించవచ్చని మండల వ్యవసాయాధికారి మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం సిబ్బంది పురిణి బ్రహ్మయ్య, నరసింహులు, రెడ్డిప్ప, పిట్టు చిన్న వెంకటేశ్వరరెడ్డి, మనోహర్, రెహమాన్ బాషా, కాశింబీ, పాల్గొన్నారు.

టెక్నాలజీపై పట్టు సాధించండి

ఒంగోలు సెంట్రల్: విద్యార్థులు టెక్నాలజీపై పట్టు సాధించాలని క్విస్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ కోరారు. స్థానిక పేస్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్స్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఎన్‌టీసీఎస్ ఇన్స్టిట్యూట్ అధినేత డాక్టర్ ఎస్‌వీ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు డిజైనింగ్‌పై అవగాహన పెంచుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ జీవీకే మూర్తి, అప్పారావు, డీన్ డాక్టర్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో అందరికీ ధీమా



నేలటూరులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డీపీఓ



ఎనికపాడులో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు

మద్దిపాడు: జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిరి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటోందని డీపీఓ నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం నేలటూరులో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. మెడికల్ క్యాంపులో అందుతున్న సేవల గురించి వైద్య సిబ్బందిని ప్రశ్నించారు. అంతే కాకుండా స్పెషలిస్ట్ డాక్టర్లు ఎవరు వచ్చారంటూ ఆరా తీశారు. రోగులకు ఇస్తున్న మందులు పరిశీలించి ప్రతి ఒక్కరి ఆరోగ్యం పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న శ్రద్ధ పట్ల ఆయన అభినందనలు తెలిపారు. డాక్టర్ల పర్యవేక్షణలో అవసరమైతే రోగులను కార్పొరేట్ ఆసుపత్రులకు కూడా సిఫారసు చేయడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తహసీల్దార్ రజని, ఏఓ సుబ్బారావు సర్పంచ్ వడేల మహాలక్ష్మి, నాయకులు దుంపా సుబ్బారెడ్డి, పాకనాటి మహానందరెడ్డి, అత్యవసర విభాగ నిపుణులు వై. మనోజన, చిన్నపిల్లల వైద్యులు డి. శ్రీనివాసరవు, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లు ఆనందమోహన్, డాక్టర్ శ్రావణ్ జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం

చీమకుర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఎనికపాడులో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, సర్పంచ్ తలారి వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యులు లింగంగుంట నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధ్యం

కొత్తపట్నం: ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన మేరకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో జీవన ప్రమాణాలు మెరుగవుతాయని ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలు వివరాలు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈవోఆర్డీ ఏ.బాలచెన్నయ్య, పీఆర్ ఏఈ శేషగిరిరావు, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ వంశీకృష్ణారెడ్డి, ఏపీవో రత్నజ్యోత్స్న, పంచాయతీ కార్యదర్శులు, జీపీఎస్ ఫెసిలిటేటర్లు హాజరయ్యారు.



అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో సుజాత

వరిలో తెగుళ్ల నివారణకు జీవామృతం

కారంచేడు: వరి సాగులో ఎలాంటి తెగుళ్లు ఆశించకుండా ఉండేందుకు ముందుగా అన్నదాతలు జీవామృతాన్ని వినియోగించాలని యూనిట్ ఇన్‌చార్జ్ వసంత శిరీష అన్నారు. మంగళవారం మండల కేంద్రం కారంచేడులో రైతు జాగర్లమూడి రామానాయుడికి చెందిన పొలంలో నిర్వహించిన కార్యక్రమంలో జీవామృతం తయారు చేసే విధానాన్ని చూపించారు. పకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తే వరిలో చీడ, పీడలతో పాటు తెగుళ్లు ఆశించకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో మోడల్ మేకర్ నాగరాజు, రైతులు పాల్గొన్నారు.



వరిని జీవామృతంలో ముంచి నాటుతున్న రైతులు